జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శనివారం, జనవరి 31, 2025 పేజీలు: 7








## ఉపాధ్యాయ వృత్తి
# పవిత్రమైనది

-విద్య,జ్ఞానం ఎవరి సొత్తు కాదు
-మక్తల్ లో త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూల్
-కలలను విద్యార్థులు సహకారం చేసుకోవాలి
-మురళీధర్ రెడ్డి విద్యుదాతగా గుర్తింపు
-మంత్రి వాకిటి శ్రీహరి.

2 లో




## మఖ్తల్ లో నామినేషన్ కేంద్రాలను
# పరిశీలించిన కలెక్టర్




2 లో

## మాదకద్రవ్యాల రవాణాను
# అరికట్టాలి

-యువత మత్తు పదార్థలకు దూరంగా ఉండాలి
-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ : జనవరి 39**
**ప్రజా జ్యోతి**

మాదకద్రవ్యాల అక్రమ రవాణా వెనుక ఉన్న మూలాలపై గట్టి దెబ్బ కొట్టేలా జిల్లా అధికారులు అంతర్గత సమాచారాన్ని సేకరించి,జిల్లాను మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు కృషి చేయాలని సంబంధిత శాఖల అధికారులనుజిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.జిల్లాలో గత సంవత్సరం మాదకద్రవ్యాల రవాణాలో నమోదైన 9 కేసులపై

-మిగతా 2లో..

## మునిసిపల్ ఎన్నికలను
# పకడ్బందీగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
-ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమంలో సూచనలు





**మహబూబ్‌నగర్, జనవరి 30**
**( ప్రజా జ్యోతి బ్యూరో )**

రాబోయే మునిసిపల్ ఎన్నికలను ఎలాంటి లోపాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.
శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రిసైడింగ్,

-మిగతా 2లో..

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

**మాగనూర్, జనవరి 30 (ప్రజా జ్యోతి)**

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని రాష్ట్ర క్రీడ,పశుసంవర్ధక శాఖ, మత్స్య, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మాగనూర్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మురళీధర్ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మురళీధర్ రెడ్డి నిత్య జీవితంలో ఎందరో విద్యార్థుల జీవితాలను తీర్చి దిద్దిన విద్య ప్రదాత అని అన్నారు.భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోడానికి మార్గం చూపించే దేవుళ్ళు ఉపాధ్యాయులు అని అన్నారు.అబ్దుల్ కలాం చెప్పిన విధంగా కలలుకని వాటిని సహకారం చేసే దిశగా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ప్రైవేటు బడులకన్న ప్రభుత్వ బడిలోనైనా విద్య అందుతుందని అన్నారు. మండలంలో పదవ తరగతి ఫలితాల్లో తన పాఠశాలనే టాపర్గా రావడంలో మురళీధర్ రెడ్డి పాత్ర కీలకమని ప్రశంసించారు.ప్రభుత్వ బడులలో చదివిన విద్యార్థులే సివిల్స్ కు ఎంపిక అవుతున్నారని గుర్తు చేశారు. మక్తల్ లో 230 కోట్ల తో ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంభం చేస్తామన్నారు. విద్యా జ్ఞానం ఎవరి సొత్తు కాదని కష్టపడి చదివితే అందరికీ అందుతుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. మురదర్ రెడ్డి ఉపాధ్యాయుడిగా చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన సేవలను కొనియాడారు. వయస్సు కు మాత్రమే రిటైర్మెంట్ గాని తెలివికి కాదన్నారు. తనకున్న జ్ఞానంతో సమాజ అభివృద్ధికి తనవంతు కృషి చేయాలని కోరారు. ఆయన శేష జీవితంలో అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యా బృందం మంత్రికి సన్మానం చేసి కార్యక్రమానికి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సహచర ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించి ప్రశాంత జీవితం కొనసాగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు పుష్పగుచ్ఛలతో కో లహలంతో స్వాగతం పలికారు. మాకు ఇంతకాలం ప్రేమ, ఆప్యాయతలతో విద్య బోధన చేసిన సారు ఇక రారని తెలిసి బాధతో విద్యార్థులు కంటతడి పెట్టుకున్నారు. అప్పుడప్పుడు పాఠశాలకు రావాలని విద్యార్థులు మురళీధర్ రెడ్డిని కోరారు. విద్యార్థులు చక్కగా చదువుకుని తన పేరు నిలబెట్టాలని అన్నారు. నేను ఎప్పుడు మీతోనే ఉంటానని భరోసా ఇచ్చారు. ఇంతకాలం సహకరించిన సహచర ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాగనూర్ సర్పంచ్ దండు జనార్దనమ్మ,స్కూల్ చైర్మన్ ఇందిరమ్మ,పాఠశాల ఉపాధ్యాయ బృందం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మఖ్తల్‌లో నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 30 (ప్రజా జ్యోతి): మఖ్తల్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ చివరి రోజు కావడంతో నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిక్తా పాట్నాయక్ క్షుణ్ణంగా పరిశీలించారు. మఖ్తల్ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో అవలంభించే విధి విధానాలపై అధికారులకు కలెక్టర్ సిక్తా పట్నాయక్ పలు సూచనలు చేశారు. నామినేషన్ ల ప్రక్రియపై ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని,ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం నుండి ఎన్నికల గట్టం ముగిసేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఈరోజు నామినేషన్ ల ప్రక్రియ చివరి రోజు కావడంతో సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు స్వీకరించాలని రేపు పదకొండు గంటల నుండి స్క్రూటినీ ప్రారంభమవుతుందని, 3వ తేదీన బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితా ముద్రణ చేస్తామని ఈ నెల 11న పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని,13 వ తేదీన కౌంటింగ్ చేసి ఫైనల్ రిజల్ట్ ప్రకటిస్తామని,నారాయణపేట జిల్లాలో నారాయణపేట,మక్తల్,మద్దూరు,కొస్గి మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయనీ, ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆద్వర్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని,నారాయణపేట కలెక్టరేట్ లో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూ కలెక్టర్ రాజేందర్ గౌడ్, మునిసిపల్ కమిషనర్ శ్రీరామ్, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగ శివ తో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మునిసిపల్ ఎన్నికలను అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశం ఉన్నందున, ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్ అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా శ్రద్ధగా వినడంతో పాటు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఏవైనా సందేహాలు ఏర్పడితే, ప్రిసైడింగ్ అధికారులకు అందజేసిన కరదీపికను (హ్యాండ్‌బుక్) జాగ్రత్తగా అధ్యయనం చేసి, చట్టబద్ధంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే తమకు కేటాయించిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు సకాలంలో చేరుకొని, ఫారం--12కు సంబంధించిన ఎన్నికల సామగ్రిని పూర్తిగా పరిశీలించి, ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. తమకు కేటాయించిన సిబ్బందిని సమన్వయంతో సమీకరించి, అందరూ కలిసికట్టుగా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శివేంద్ర ప్రతాప్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, మాస్టర్ శిక్షకులు బాలు యాదవ్ బైకాని, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రయాన్ని సందర్శించిన లీగల్ సర్వీసెస్ అథారిటి సెక్రటరీ ఏ.శ్రీదేవి

### -వృద్ధులకు మెనూ ప్రకారం ఆహారం ఇవ్వాలి

నాగర్ కర్నూల్ : జనవరి 30ప్రజా జ్యోతి

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాన్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు బిజినపల్లి గ్రామంలోని లూర్దునగర్ లోనిప్రశాంత నిలయం వృద్ధాశ్రమాన్ని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఏ.శ్రీదేవి సందర్శించి వృద్ధుల యోగ క్షేమాలను తెలిదుకున్నారు. ఈసందర్భంగా వారికి మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని అడిగి వివరాలు అడిగి వారిచే పాటలు పాడించి






ఉత్సాహపరచడంజరిగింది.జీవితంలో వృద్ధాప్య దశ అనేది చివరి దశ కాబట్టి అందరూ ఆహ్లాదంగా,సంతోషకరంగా ఉండాలన్నారు.మా సంస్థ ద్వారా సహాయంకావాలంటే సహాయ సహకారాలు అందిస్తామనిఅన్నారు.వృద్ధులకు బిస్కట్ ప్యాకెట్లు,బన్నులు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య,సిస్టర్ రవికుమారి ఆశ్రమ నిర్వాహకురాలు,వృద్ధులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల రవాణాను అరికట్టాలి

ఆరా తీసి ఆయా కేసుల పురోగతిపై అదనపు ఎస్పీని అడిగి తెలుసుకున్నారు.మాదక ద్రవ్యాల రవాణా,విక్రయం,సరఫరా చేసే వారికి విధిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలనిఅదనపు ఎస్పీని ఆదేశించారు.ప్రస్తుతంసమాజాన్ని అల్కహాల్,గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీవ్రంగా పీడిస్తున్నాయనియువతతో పాటు అధికారులు కూడా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని,విద్యార్థులు,యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతున్న సమయంలో పెడదారి పడితే వారిజీవితాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని,ఈ విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించిపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నప్పుడే ఉత్తమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందనిఅన్నారు.జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణాపై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయాలని,గంజాయి,ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై గ్రామస్థాయిలో,విద్యా సంస్థల్లో

విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించాలనిసూచించారు.ముఖ్యంగా జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు తెలిపారు.ఈవ్యవహారాల్లో ఎక్కడైనా పాఠశాల సిబ్బంది లేదా ఉద్యోగుల ప్రమేయముంటే వారిని ఉద్యోగం నుంచి పూర్తిస్థాయిలో తొలగించేలా చర్యలుతీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.జిల్లాలో మత్తు పదార్థాలకు బానిసైన వారికి ఆసుపత్రుల్లో చికిత్స అందించడంతో పాటు,కనీసం ఆరు నెలల పాటు కౌన్సిలింగ్ నిర్వహించి పూర్తిస్థాయిలోమాదకద్రవ్యాల వినియోగం నుంచి దూరం చేసేలా అవగాహన కల్పించాలని వైద్య,ఆరోగ్యశాఖఅధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పి.అమరేందర్,దేవ సహాయం, అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు,డిఎంహెచ్వోఓ డాక్టర్ రవి నాయక్,డీఈఓ రమేష్ కుమార్,అచ్చంపేట డిఎస్పి శ్రీనివాసులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో గణతంత్ర వేడుకల్లో పాలమూరు ఒగ్గు డోలు సాంస్కృతిక వైభవం



**కొల్లాపూర్ జనవరి 30 ప్రజా జ్యోతి**

ఢిల్లీలో వేదిక పైన నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తెలంగాణ సంప్రదాయ కళారూపం ఒగ్గు డోలు ప్రదర్శనతో పలువురి ప్రశంసలు అందుకున్న వారిలో ఒకరు కొల్లాపూర్ వాసి శివరాజ్ ఢిల్లీలో తెలంగాణ సాంస్కృతి ఆచారాల ప్రతిభను చాటారు. కొల్లాపూర్ పీజీ కళాశాల విద్యార్థి ఒగ్గు కళాకారుడు శివరాజ్ ని శుక్రవారం రోజు పాలమూరు యూనివర్సిటీ అధికారులు శాలువతో సన్మానించి కాలేజీ తరఫున ఢిల్లీలో మన పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన విద్యార్థికి యూనివర్సిటీ అధ్యాపకులు సిబ్బంది అభినందించారు.

ఢిల్లీ గణతంత్ర వేడుకల్లో ఒగ్గు డోలు ప్రదర్శనను విజయవంతంగా నిర్వహించి తిరిగివచ్చిన శివరాజ్ ని అనంతరం పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ , రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.రమేష్ బాబు,ప్రిన్సిపాల్ డాఎమార్కుపోలోనియస్ కళాకారుడు శివరాజ్ ని ప్రత్యేకంగా యూనివర్సిటీ తరపున అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతీయ వేదికపై తెలంగాణ సంస్కృతి జానపద కళలకు శివరాజ్ ప్రాణం పోసి గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని తెలిపారు.

ఒగ్గు డోలు ప్రదర్శన ద్వారా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను దేశవ్యాప్తంగా పరిచయం చేయడంలో ఈ ప్రదర్శన కీలక పాత్ర పోషించిందని వారు ప్రశంసించారు భవిష్యత్తులో ఇలాంటి మరిన్నిజాతీయ,అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శనలు ఇవ్వాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్

## -ఎన్నికల వార్తలపై నిఘా ఉంచాలి
## -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్: జనవరి 30 ప్రజా జ్యోతి**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న రాజకీయ వార్తలపై పటిష్టమైన నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని డీపీఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (వీజవీజ) కేంద్రాన్ని అదనపు కలెక్టర్ దేవ సహాయంతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్‌మాట్లాడుతూ రోజువారీగా దినపత్రికలు,స్థానిక టీవీ ఛానళ్లలో ప్రసారమయ్యే వార్తలను నిశితంగా గమనించాలని,ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రచారం అవుతున్న అంశాలను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అనుమానితపెయిడ్ న్యూస్‌పై ప్రత్యేక దృష్టి సారించి,వాటి వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలని,సోషల్ మీడియాలో ప్రచారమయ్యే తప్పుడు వార్తలు,తప్పుదారి పట్టించే ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.మీడియా సెంటర్ రికార్డులను,డాక్యుమెంటేషన్ ను పక్కాగానిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలోజిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కిరణ్ కుమార్,కార్యాలయ సిబ్బంది వెంకటయ్య,శ్రీను, శివ,రాము,పాషా తదితరులు ఉన్నారు.

# మూడు రోజుల తర్వాత వెలుగులోకి వచ్చిన అనుమానస్పదంగా వ్యక్తి మృతి

**గద్వాల ప్రజా జ్యోతి జనవరి 30:**



గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ నీ వివరణ కోరగా తెలిపిన ప్రకారం గద్వాల మండలం అనంతపురం గ్రామం నుండి పూడూర్ వెళ్లే మార్గంలో ఓవ్యక్తి మూడు రోజుల క్రితం అనుమానస్పదంగా మృతి చెందాడు.అట్టి విషయం తెలుసుకున్న గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్,కానిస్టేబుల్ కలిసి గురువారం మధ్యాహ్నం సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికీ తరలించారు.మృతి చెందిన వ్యక్తి ఎర్రవల్లి మండలం దువ్వాసిపల్లి గ్రామానికి చెందిన వడ్డే పర్శ (34) తండ్రి వడ్డే హుసేన్ గా గుర్తుంచినట్లు తెలిపారు.మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఏడాది క్రితం భార్య వదిలి వెళ్లినట్లు తెలిపారు.అనుమానాలుమృతి చెందిన చోట మద్యం బాటిల్ లాంటివి ఉండటంతో అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం




**నాగర్ కర్నూల్ : జనవరి 30 ప్రజా జ్యోతి**

విద్యారంగంలో అత్యుత్తమ సేవలు అందిస్తూ, గత ఐదు సంవత్సరాలుగా ఎస్సెస్సీ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హిందీ ఉపాధ్యాయుడు మహమ్మద్.మన్సూర్ ను జిల్లాస్థాయి ఉత్తమ సేవా అవార్డు ఇచ్చి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులఅభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తూ,పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించడం,వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం,సాయంత్రంతరగతులలో స్వంత ఖర్చులతో విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేయడం వంటి సేవలు అందిస్తున్నందుకు ఈ గౌరవం దక్కిందన్నారు.అలాగే ప్రతి విద్యా సంవత్సరంలో సెలవులు వాడుకోకుండా నిరంతరం పాఠశాలకు హాజరై విద్యాబోధనలో నిబద్ధతతో పనిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలోఆర్.యు.పి.పి.టి.ఎస్ జిల్లా అధ్యక్షుడు విజయకుమార్,ప్రధాన కార్యదర్శి శ్రీను,సంఘ నాయకులు ఎండి బురాన్,రూపులా నాయక్, సాజిద్,బొమ్మసాని శ్రీనివాసులు,రాజు నాయక్ , కిషోర్,తగిళ్ళ శ్రీనివాసులు,రాకేష్,రవి,సుదర్శన్, రహీం,లక్ష్మ య్య,విష్ణు,బాల స్వామి, పాల్గొని అభినందనలు తెలిపారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్ సర్పంచ్ కేతేరి ధర్మతేజ.





**కొల్లాపూర్ జనవరి 30 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల పరిధిలోని జాలుబావి తండాలో మంగళవారం రోజు ప్రమాద వశాత్తు అగ్నిప్రమాదం జరిగిన నేపద్యంలో పెంట్లవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొండూరు గ్రామ మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్ ప్రజెంట్ సర్పంచ్ కేతూరి ధర్మతేజ బాధిత కుటుంబానికి అండగా భరోసానిచ్చారు.జాలుబావి తండా కు చెందిన రెడ్డి పరశురాముడు తన వ్యవసాయ పొలంలో ఏర్పాటు చేసుకున్న నివాస గృహం మంగళవారం రోజు మధ్యాహ్నం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది.ఈ ఘటనతో కుటుంబం తీవ్ర ఆర్థిక మానసిక నష్టాన్ని ఎదుర్కొంది. ఇట్టివిషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్ స్వయంగా జాలుబావి తండాకు చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి, తన వంతు ఆర్థిక సహకారాన్ని అందించారు. ప్రభుత్వ పరంగా కూడా బాధిత కుటుంబానికి తగిన సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు,కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డే మాన్ రాముడు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీనీగా శ్రీను,కావలి ఈశ్వరయ్య,నల్లబోతుల వెంకటయ్య,సంఘనమోని రాము,నల్లపోతుల కురుమయ్య ,నల్లోతుల వెంకటయ్య,సత్యం,రాము,పరుషరాముడు,కృష్ణ,డీలర్ కురుమయ్య,కలీల్ తదితరులు పాల్గొన్నారు

# భాషాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి కీలకం

## -జిల్లా విధ్యాధికారి రమేష్ కుమార్

**నాగర్‌కర్నూల్ : జనవరి 29ప్రజా జ్యోతి**

విద్యార్థుల్లో భాషల పట్ల అవగాహన పెంపొందిస్తేనే ఇతర సబ్జెక్టుల విషయాలను సులువుగా అర్థం చేసుకునే సామర్థ్యం మెరుగవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చేతుల మీదుగా రికగ్నైజ్డ్ జిల్లా ఉపాధ్యాయ పండిత పరిషత్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భాషా ఉపాధ్యాయులు విద్యార్థుల్లో భాషలపై ఆసక్తి,నైపుణ్యాలను పెంపొందిస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని,భాషాభివృద్ధి ద్వారా విద్యార్థుల ఆలోచనా శక్తి,వ్యక్తీకరణ నైపుణ్యాలుమరింతబలోపేతం అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు విజయకుమార్,ప్రధానకార్యదర్శిశ్రీనివాస్ గౌడ్,సంఘం నాయకులు బురాన్ సాజిద్,రాజు నాయక్,కిషోర్,రూప్లానాయక్,విష్ణు,లక్ష్మయ్య,సుదర్శన్,బాలస్వామిపాల్గొన్నారు

.



# విశ్రాంత ఉద్యోగుల సంఘంలో గాంధీ వర్ధంతి

**నాగర్ కర్నూల్ : జనవరి 30 ప్రజా జ్యోతి**

మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొనిశుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి,నివాళులు అర్పించిమౌనం పాటించారు.అనంతరం వక్తలు ప్రసంగిస్తూ గాంధీజీని ఎవరు ఎప్పుడు ఏ కోణంలో చూసినా ఉత్తమ వ్యక్తిత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న సంపూర్ణ రూపం ఆవిష్కరణతో నూతనోత్తే-జాన్ని ఇస్తుందని,నేటి తరంతో పాటు భవిష్యత్ తరాలకు ఆయన మార్గదర్శకుడని,పేదరికం, అంటరానితనం,నిరక్షరాస్యత నిర్మూలన,చెడుఅలవాట్లకు దూరంగా ఉండే సభ్య సమాజం నిర్మాణం కావాలని,వీటన్నిటి సమాహారమైన గ్రామీణ భారతావని ఆయన కలలుగన్న గ్రామ స్వరాజ్యం సంపూర్ణ రూపమని,మనసా వాచా కర్మణా ఆచరించడం నైజమని,సమాజంలో అన్యాయాన్ని ఎదుర్కోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిదని,పోరాట ప్రతిమ సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నదే ఆయన దృఢవిశ్వాసమని,సత్యం,అహింసను పాటిస్తూ,సత్యాగ్రహాన్ని ఆయుధంగా మలిచి ఆంగ్లేయులను ఈ దేశం నుండి




పారద్రోలి భారత దేశానికి స్వాతంత్ర్యం ప్రసాదించారని,జీవితాన్ని బలాలతో పాటు బలహీనతలను కూడా ఆత్మకథలో వివరించిన ఘనత గాంధీజీకే దక్కిందన్నారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్,కోశాధికారి వెంకటశెట్టి, యుగంధర్ రెడ్డి,ప్రభాకర్,లింగా రెడ్డి, రాములు, నరోత్తం రెడ్డి,శ్రీనివాసులు,ప్రసాద్,సింహారెడ్డి,లింగారెడ్డి,కృష్ణయ్య, పాల్గొన్నారు.

# కోప్పునూర్ గ్రామంలో యూరియా పంపిణీ

**చిన్నంబావి, జనవరి 29 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని కొప్పునూర్ గ్రామంలో రబీ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని యూరియా పంపిణీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏఈఓ సుభాహన్ పాష నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు మొబైల్ యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకుని కొనుగోలు చేసే విధానంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానం ద్వారా రైతులు ఇంటి నుంచే యూరియాను బుక్ చేసుకుని అవసరమైన సమయంలో పొందవచ్చని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న మాట్లాడుతూ, గతంలో లాగా క్యూ లైన్లలో నిలబడి ఇబ్బందులు పడకుండా, పారదర్శకంగా యూరియా పంపిణీ జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామ ఉప సర్పంచ్ అగ్గన్నగారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కొప్పునూర్ శివారులో శనగలు, మినుములు, నువ్వులు అధికంగా సాగు చేసినట్లు తెలిపారు. రైతులు ఒకేసారి ఎక్కువ మొత్తంలో యూరియా తీసుకోకుండా, పంటకు అవసరమైన మోతాదులో దఫాదఫాలుగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగా బిచుపల్లి యాదవ్, బంకుమిది చక్రధర్ రెడ్డి, కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అగ్గన్నగారి ప్రతాప్ రెడ్డి, బాలు యాదవ్, పసుల భరత్, బంకుమిది రాంభూపాల్ రెడ్డి, సీఈఓ నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపూర్ గ్రామంలో నర్సరీ పనులు ప్రారంభం



**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి30:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నర్సరీ పనులు ప్రారంభమయ్యాయి.గ్రామాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దడంతో పాటు పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఈ నర్సరీ పనులు చేపట్టినట్లు గ్రామ పెద్దలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యం.సాయప్ప మాట్లాడుతూ,నర్సరీ ద్వారా మొక్కల పెంపకం చేపట్టి గ్రామంలో విస్తృతంగా వృక్షారోపణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.నర్సరీ పనుల ప్రారంభ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి యండి.షాజిల్,టి ఏ మురళి,ఉపసర్పంచ్,ఫీల్డ్ అసిస్టెంట్ కుమార్ స్వామి,గ్రామస్థులు లాలప్ప పాల్గొన్నారు.

# మండల విద్యాధికారి వర్ద్యాల పాఠశాలను ఆకస్మికంగా విజిట్

**కొల్లాపూర్ జనవరి 30 ప్రజా జ్యోతి**

పాఠశాలలో ఉన్న5వ తరగతి 3 వ తరగతి విద్యార్థులను తెలుగు ఇంగ్లీష్ పుస్తకాలను చదివించారు కొంతమంది విద్యార్థులు చదువలేని కారణంగా వారి పైన స్పెషల్ కీర్తి తీసుకొని చదువుటకు అక్షరాలు గుర్తించుటకు తగు ఏర్పాటు చేసుకోవాలని, లేనియెడల తగు చర్యలు తీసుకుంటామని మండలం విద్యాధికారి ఉపాధ్యాయులకు సూచన పాఠశాలలో ఉన్న విద్యార్థుల హాజరు రిజిస్టర్ ఉపాధ్యాయుల రిజిస్టర్ టేస్ట్ రిజిస్టర్ మిడ్ డే మీరు రిజిస్టర్ పరిశీలించారు. 3వ. తరగతి విద్యార్థులకు ఎస్ ఎఫ్ ఎస్ పరీక్షలకు సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించమైనది. మధ్యాహ్నం భోజనాన్ని వారితో నాణ్యమైన సూచి శుభ్రమైన భోజనము విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించనైనది. ఆటు తరువాత ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ఉన్న ఫేర్వెల్ పార్టీకి అక్కడి ప్రిన్సిపాల్ ఆహ్వాన మేరకు వెళ్లి అక్కడి విద్యార్థినిలకు సూచిస్తూ చక్కగా ఇంటర్ లొ చదువుకొని మంచి మార్కులు తెచ్చుకుని ఇటు కాలేజీకి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించనైనది. అటు తరువాత ఎస్ ఓ గారి పిలుపుమేరకు కె జి వి బి కొల్లాపూర్ కు ఈనాగ్రా ల్ మరియు ఫేర్వెల్ సమావేశమునకు అక్కడికి డి




ఈ ఓ జె సి డి ఓ రావడం అక్కడి విద్యార్థి నీల యొక్క నృత్య ప్రదర్శనలు చూసి వారు వారు ఇంటర్లో పదవ తరగతిలో సాధించిన ప్రతిభా పాటవానికి డిఇఓ జె సి డి ఓ మేడంగారు ఎంఈఓ ఆ విద్యార్థులు అందరిని సన్మానించనైనది వారితోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సిబ్బటీ నరసింహారావు



**కొల్లాపూర్ జనవరి 30 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో మున్సిపాలిటీ పదనాలుగు వార్డుకు చెందిన సిబిడీ నరసింహారావును కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి. 14వ వార్డు కౌన్సిలర్గా మూడవరోజు ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారులకు నామినేషన్ల పత్రాలను సమర్పించిన వార్డు హాలో ఉన్న ప్రజలు అభిప్రాయాల మేరకు 14వ. వార్డుకౌన్సిలర్ అభ్యర్థిగా సిబ్బటీ నరసింహారావును ప్రతిపాదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర రావు, తమటం వెంకట స్వామి గౌడ్, అర్జున్ గౌడ్,వడ్లజగన్.కలసిమూడవరోజు నామినేషన్ పత్రాలను ఎలక్షన్ అధికారులకు సమర్పించారు.

# పౌరహక్కుల దినోత్సవం

### -అంటరానితనం పాటిస్తే కఠిన చర్యలు - తహసీల్దార్ శ్రీనివాసులు

**చిన్నంబావి జనవరి 29 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ... సమాజం మారుతున్న నేపథ్యంలో కుల, మత బేధాలు లేకుండా అందరూ ఐక్యతతో జీవించాలని సూచించారు.ఇప్పటికీ ఎక్కడైనా అంటరానితనం పాటించడం, కులం పేరుతో దూషించడం, దేవాలయాల్లోకి ప్రవేశం నిరోధించడం, హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి వంటి వివక్ష చర్యలు కనిపిస్తే తమకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. అలాంటి ఘటనలపై పోలీస్ అధికారులతో కలిసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతిగృహాన్ని గతంలో ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తూ ఎలాంటి ఫిర్యాదులు లేకుండా వసతిగృహం నడుస్తుండటం సంతోషకరమని అన్నారు. అర్హులైన విద్యార్థులను వచ్చే విద్యా సంవత్సరంలో అక్కడ చేర్పించాలని సూచించారు.ఎంపీడీఓ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి



సాధ్యమవ్వాలంటే కుల, మత బేధాలు లేకుండా గ్రామస్తులంతా కలిసికట్టుగా ఉండాలన్నారు.కొప్పునూర్ ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... ఏ సమస్య వచ్చినా తహసీల్దార్, ఎంపీడీఓల సలహాలు తీసుకుని పరిష్కారం పొందాలని చెప్పారు. అంటరానితనం పాటించే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి న్యాయం పొందాలని సూచించారు.అనంతరం పోలీస్, వైద్య శాఖల సిబ్బంది షెడ్యూల్డ్ కులాల ప్రజలకు, హాస్టల్ విద్యార్థులకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బంది, గ్రామ సర్పంచ్, ఎస్సీ ప్రజలు పాల్గొన్నారు.

## 20వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఆకుల మంజుల శివకుమార్ నామినేషన్ దాఖలు



**సదాశివపేట జనవరి 30 ప్రజాజ్యోతి:**

పట్టణంలోని 20వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆకుల మంజుల శివకుమార్ శుక్రవారం నాడు పార్టీ శ్రేణులతో కలిసి పురపాలక సంఘంలో తమ నామినేషన్ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బక్కప్ప. మారేపల్లి శివకుమార్. ముంగిమల్లేశం. సంగమేశ్వర్ రెడ్డి. మల్లేశం. అంజన్న. అయూబ్. రహమాన్. ఉమేష్. రమేష్ మేస్త్రి. శ్రీనివాస్ పాల్గొన్నారు




## నామినేషన్ దాఖలు చేసేందుకు బయలుదేరిన22 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గారెల గౌరీదేవి తుల్జారాం

**సదాశివపేట జనవరి 30 ప్రజాజ్యోతి:**

జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో 22వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గారెల గౌరీ దేవి తుల్జారాం శుక్రవారం జి టి ఆర్ వెంచర్ నుండి ఊరేగింపుగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. వార్డు అభివృద్ధి కి తన వంతు సహకారం ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండి తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు. నాయకులు అభిమానులు పాల్గొన్నారు...

## డాక్యుమెంట్లు పోయినవి

మల్దకల్ జనవరి30(ప్రజా జ్యోతి ప్రతినిధి):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం,శేషంపల్లీ గ్రామానికి చెందిన బోయ నర్సింహులు జనవరి 23న,కర్నూలు నుండి స్వగ్రామానికి వస్తుండగా,కర్నూలు జిల్లా పందిపాడు గ్రామ శివారులోసర్వే నంబర్ 10,ప్లాట్ నంబర్205 కు సంబంధించిన డాక్యుమెంట్ నంబర్: 1981/1807 గల ముఖ్యమైన పత్రాలు బస్సులో పోయినవి.ఈ పత్రాలు ఎవరికైనా దొరికినట్లయితే దయచేసి క్రింది నంబర్‌కు సమాచారం అందించగలరు.సెల్ నంబర్: 7997454641

# పాలమూరు మున్సిపల్ బరిలో జనసేన

**– కార్పొరేషన్ లో నామినేషన్ వేసిన అభ్యర్థులు**



**మహబూబ్‌నగర్, జనవరి 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
పాలమూరు నగర పాలక ఎన్నికల బరిలో జనసేన పార్టీ తన అభ్యర్థులను బరిలో నిలిపింది. పార్టీని తెలంగాణ లోనూ సంస్థాగతంగా బలోపేతం చేయాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు జనసేన నాయకులు తెలిపారు. ఈ ఎన్నికల్లో జనసేన అభ్యర్థులు గెలవడంతో పాటు పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆశయాలు, ఈ ప్రాంతంపై ఆయనకున్న అనుబంధాన్ని ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మహబూబ్ నగర్ ఎలక్షన్ ఇన్ ఛార్జి బొర్రా వెంకట అప్పారావు తెలిపారు. శుక్రవారం సుమారు 20 మంది జనసేన అభ్యర్థులు భారీ ర్యాలీతో పూల వర్షంలో పవన్ కళ్యాణ్ జెండాలు, గ్లాసు గుర్తులతో ఊరేగింపుగా వచ్చి మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ లో నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎలక్షన్ ఇన్ ఛార్జి బొర్రా వెంకట అప్పారావు మాట్లాడుతూ ఏపీలో అద్భుతమైన స్ట్రైక్ రేట్ సాధించిన జోష్ తో తెలంగాణలోనూ సత్తా చాటాలని పవన్ కళ్యాణ్ భావిస్తున్నట్లు తెలిపారు. జనసేన వ్యూహం సీట్లు గెలవడమే కాదు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకోవడమే ప్రథమ లక్ష్యమని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మొదటి సారి పోటీ చేస్తున్న అన్ని స్థానాలలో యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజల ఆశీర్వాదాలను పొందుతూ విజయం సాధించి ప్రజాసేవ చేస్తామని అభ్యర్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయడానికి ఓటు అనే ఆయుధాన్ని పోరాడే సైనికులకు ఇచ్చి.. పవన్ కళ్యాణ్, మెగాస్టార్ చిరంజీవి అభిమానులంతా జనసేన అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్లో ఎలాగైతే పవన్ కళ్యాణ్ గారికి పట్టాం కట్టారో అలాగే తెలంగాణలో కూడా జనసేన మరింత పటిష్టం చేస్తూ ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. జనసేన అభ్యర్థులు గండ్ల శ్రీదేవి. గోనెల మంజుల, ఈశ్వర్బాయ్, లక్ష్మమ్మ, తిమ్మాపురం ఆంజనేయులు, రాంబాబు, గండ్ల శివ. కిషోర్ లాల్, చెన్నారపు రవికుమార్, బండ సుదర్శన్, డి రవీందర్, ఎస్. బాలరాజు, కనకదుర్గ, నరేష్ కుమార్, వంశీధర్ రెడ్డి, రాము, బంగ్ల శ్రీనివాసులు, గళ్ల రామరాజు, ప్రశాంత్ నాయక్ తదితరులు నామినేషన్లు వేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే తమ ముందున్న కర్తవ్యమని అభ్యర్థులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జనసేన పార్టీ నాయకులు పీఆర్ రాఘవేంద్ర, భరద్వాజ్, శివకుమార్, మీడియా కోఆర్డినేటర్ కొల్లా శంకర్, నడింపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 6వ డివిజన్‌లో అభివృద్ధి నినాదం మోగింది!

**– బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మిట్టమిది బాలరాజ్**

**– ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**




**మహబూబ్‌నగర్ 30 జనవరి 2026**
మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 6వ డివిజన్ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఈ క్రమంలో బీజేపీ అభ్యర్థిగా మిట్టమిది బాలరాజ్ శుక్రవారం అధికారికంగా తన నామినేషన్‌ను దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమం సందర్భంగా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో డివిజన్‌లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బాలరాజ్ మాట్లాడుతూ, 6వ డివిజన్ ప్రజలు తనపై నమ్మకం ఉంచి కార్పొరేటర్‌గా గెలిపిస్తే వార్డు అభివృద్ధిని తొలి ప్రాధాన్యంగా తీసుకుంటానని స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, అంతర్గత రహదారులు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ఏ సమస్య ఉన్నా కార్పొరేటర్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ డీకే అరుణ సహకారంతో కేంద్ర ప్రభుత్వ పథకాలను వార్డు స్థాయికి తీసుకువచ్చి, పేదలు, మధ్యతరగతి ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటానని బాలరాజ్ పేర్కొన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధిని వేగవంతం చేయడమే బీజేపీ లక్ష్యమని అన్నారు. 6వ డివిజన్‌లో గత కొంతకాలంగా మౌలిక వసతుల కొరత, ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం ఉందన్న భావన నెలకొని ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో అభివృద్ధి, పారదర్శక పాలన నినాదంతో బాలరాజ్ ముందుకు రావడం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, స్థానిక నేతలు పాల్గొని బాలరాజ్‌కు మద్దతు ప్రకటించారు. “వార్డు అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకుడిగా బాలరాజ్ నిలుస్తాడు” అని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో 6వ డివిజన్ ఫలితం నగర రాజకీయాల్లో కీలకంగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధి అజెండా, కేంద్ర--రాష్ట్ర స్థాయి నాయకత్వ మద్దతుతో బాలరాజ్ పోటీ ఆసక్తికరంగా మారిందని వారు చెబుతున్నారు.
ఈ కార్యక్రమంలో మొసలి భాస్కర్ రెడ్డి దళిత మోర్చా నాయకులు కొండయ్య మిట్టమీది నాగరాజ్, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్-45లో స్వతంత్రంగా బరిలోకి అఫ్రోజ్ ఖాన్

**– టీచర్స్ కాలనీ నుంచి కార్పొరేటర్ పదవికి పోటీ... అభివృద్ధి, ప్రజాసమస్యలే అజెండా**

**మహబూబ్‌నగర్, జనవరి 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 45వ డివిజన్‌లో కార్పొరేటర్ పదవికి టీచర్స్ కాలనీకి చెందిన అఫ్రోజ్ ఖాన్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారు. స్థానిక సమస్యలపై స్పష్టమైన అవగాహనతో పాటు ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందించాలనే లక్ష్యంతో తాను ఎన్నికల పోటీలోకి వచ్చానని అఫ్రోజ్ ఖాన్ తెలిపారు. డివిజన్‌లో త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కారమవలసి ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా టీచర్స్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులు సమానంగా జరగాలన్నదే తన ప్రధాన ఆకాంక్ష అని అన్నారు. పార్టీ రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యలే తన అజెండాగా ముందుకు సాగుతానని, కార్పొరేటర్‌గా ఎన్నికైతే ప్రతి సమస్యను మున్సిపల్ కార్పొరేషన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అఫ్రోజ్ ఖాన్ స్పష్టం చేశారు. ప్రజల మద్దతుతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంటూ, 45వ డివిజన్ ఓటర్లు తనను ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## 13వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్ర విశాల నాగరాజ్ నామినేషన్ దాఖలు



**సదాశివపేట జనవరి 30 ప్రజాజ్యోతి:**
13వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్ర విశాల నాగరాజ్ గౌడ్ శుక్రవారం తమ నామినేషన్ను పురపాలక సంఘం కార్యాలయంలో దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కాప్షన్ సభ్యులు అక్బర్ హుస్సేన్ పార్టీ నాయకులు. దిద్దికి నాగేష్. సాయి. కార్తీక్ .ధనుంజయ గౌడ్. వీరేందర్ గౌడ్. తదితరులు

## 25.26. వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన తుమ్మలపల్లి అనురాధ పృథ్వి రాజ్ దంపతులు



**సదాశివపేట జనవరి 30 ప్రజాజ్యోతి:**
మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నాడు పట్టణంలోని25.26. వార్డులలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి తుమ్మలపల్లి అనురాధ పృథ్వీరాజు దంపతులు తమనామినేషన్లను శుక్రవారం దాఖలు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజల కు ఎల్లవేళలా అండగా ఉండి తమ వంతు సేవలందిస్తామని. వార్డు అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దల సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు

## కన్న బిడ్డ కడుపు నింపడం కోసం నేను చేస్తున్న కష్టంలో నా బిడ్డ బరువు ఎంత అని బాధ్యత ఉన్న ఓ గొప్ప తల్లి



**కొల్లాపూర్ జనవరి 30 ప్రజా జ్యోతి**
ఇప్పుడున్న పరిస్థితుల్లో చదువు అనేది అక్కడ ఏమి రాసి ఉందో అది చదవడానికి మాత్రమే పనికి వస్తుందేమో కానీ బాధ్యత అనేది ఖచ్చితంగా తెలివిని పెంచు తుంది. మన చదువులు మనల్ని ఎటు తీసుకపోతున్నా యి అనేదానికి ఉదాహరణ ఈ చిత్రం. కన్న బిడ్డను నడిపిస్తూ కుక్కను ఎత్తుకున్న గొప్ప విద్యావంతురాలుగా కనిపిస్తున్న ఆమె ఒక వైపు. కన్న బిడ్డ కడుపు నింపడం కోసం ఆమె చేస్తున్న కష్టంలో నా బిడ్డ బరువెంత అని బాధ్యతతో ఉన్న ఒక గొప్ప తల్లి.

## మద్దూర్ మున్సిపాలిటీ పదవ వార్డు కౌన్సిలర్‌గా జి.గోవిందు నామినేషన్




**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి30:**
నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పదవ వార్డు కౌన్సిలర్‌గా జి.గోవిందు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కేంద్రంలో ఎన్నికల అధికారులు ఆయన పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు మద్దతుగా మద్దూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ప్రజల సమస్యల పరిష్కారం, వార్డు అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు జి.గోవిందు తెలిపారు.

# బిజెపి పార్టీ నామినేషన్ ర్యాలీ

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి



**నాగర్ కర్నూల్ జనవరి 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
నేడు నాగర్‌కర్నూల్ పట్టణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీజేపీ సభ్యుల నామినేషన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీ రామాలయం దేవాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ వి ఎన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ వేముల నరేందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గారు మాట్లాడుతూ..మోదీ ప్రభుత్వం పట్టణాల అభివృద్ధి కోసం 'అమృత్ భారత్' పథకం ద్వారా భారీగా నిధులు కేటాయిస్తోంది. నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయి. నాగర్‌కర్నూల్ పట్టణ ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వం అభివృద్ధిని గుర్తించి, మున్సిపల్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఇంచార్జి దిలీప్ నాయక్ గారుజిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య ఆంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్లు సుధాకర్ రెడ్డి,నారాయణ చారి, శ్రీశైలం, టౌన్ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్, జిల్లా ఆఫీస్ సెక్రటరీ సి. చందు, జిల్లా కోశాధికారి రాజా రామేశ్వరరావు,జిల్లా కార్యదర్శి చంద్రకళ గారు, తిమ్మాయిపేట మాజీ ఎంపీపీ జెట్టి వెంకటేష్ గారు మాజీ జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి గారు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా వర్ధన్ రెడ్డి,గారు మండలాధ్యక్షులు చిన్నారెడ్డియశ్వంతు,శ్రీరాములు ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి బొట్టుశ్రీను,సత్యనారాయణ వెంకటేష్, కౌన్సిలర్ అభ్యర్థులు తెప్ప విష్ణు యాదగిరిరావు రాధారెడ్డి, శ్రీనాథ్ గౌడ్ పోతుల మమత,నెష రుద్రమ్మ, సౌజన్య, రాము, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పదకొండవ వార్డు కౌన్సిలర్‌గా బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి ఐమావతి నామినేషన్ దాఖలు చేశారు



**కొల్లాపూర్ జనవరి 30 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మున్సిపాలిటీ 11వ వార్డులో ఉన్న ప్రజలు భారతీయ జనతా పార్టీ తరపున ఐమావతినీ ఎన్నుకున్నా సందర్భంగా బిజెపి పార్టీ తరపున 11వ వార్డు కౌన్సిలర్ గా నామినేషన్ వేయడానికి ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించడానికి బయలుదేరారు.

## పదో వార్డు కౌన్సిలర్ గా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పలకరాముడు నామినేషన్ దాఖలు చేశారు



**కొల్లాపూర్ జనవరి 30 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మున్సిపాలిటీ 10.వ వార్డులో ఉన్న ప్రజలు బిఆర్ఎస్ పార్టీ తరపున పలక రాముడు ను ఎన్నుకున్నా సందర్భంగా బిఆర్ఎస్ తరపున 10.వ వార్డు కౌన్సిలర్ గా నామినేషన్ వేయడానికి ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించడానికి బయలుదేరారు.

# రెండవ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిగా శాంతి భూషణ్ నామినేషన్

## – పార్టీ నేతలు, కార్యకర్తల భారీ మద్దతుతో నామినేషన్ దాఖలు



**మహబూబ్‌నగర్, జనవరి 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ పరిధిలోని రెండవ డివిజన్‌కు బీఆర్ఎస్ అభ్యర్థిగా శాంతి భూషణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతును ప్రకటించారు. డివిజన్‌లో అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని శాంతి భూషణ్ ఈ సందర్భంగా తెలిపారు. త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే కార్పొరేటర్‌గా పని చేస్తానని అన్నారు. నామినేషన్ కార్యక్రమంలో కేసీ నర్సిములు, పర్వతాలు, బంగ్లా శేఖర్ గౌడ్, బాల గౌడ్, శివ రాములు, గేట్ చెన్నయ్య, కామాల్, బుచ్చిబాబు, మల్లేష్, సురేష్, నవీన్, ప్రవీణ్, పోలీస్ వెంకటయ్య, గుణ శేఖర్, చిరంజీవి, కిందింటి నర్సింహా తదితరులు పాల్గొని శాంతి భూషణ్‌కు సంఘీభావం తెలిపారు.

# మద్దూర్ మండల కేంద్రంలో మహిళలకు ఇడిపి శిక్షణ



**మద్దూరు మండల ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి:30**
నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలో యాక్సెస్ లైవ్లీహుడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డి.ఎఫ్.ఐ ప్రాజెక్టు కింద మహిళల కోసం ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (ఇడిపి) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ మహిళలకు చిన్న వ్యాపారాల ప్రారంభం,వ్యాపార అభివృద్ధి,ప్రభుత్వ పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో ప్రాజెక్ట్ మేనేజర్ సాయి సుబ్రహ్మణ్యం,డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ మంజునాథ్,క్లస్టర్ మేనేజర్ శ్రీకాంత్ పాల్గొని మార్గదర్శనం చేశారు. ప్రగతి సఖీలు సుజాత,వెంకటేశ్వరి,కల్పనా,కీర్తన,లక్ష్మి,అనురాధలు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మహాత్మా గాంధీ అహింస వాది

### వాసవి క్లబ్ ఆర్యవైశ్య యువజనసంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి

**సదాశివపేట జనవరి 30 ప్రజాజ్యోతి:**
మహాత్మా గాంధీ అహింస వాది దేశ స్వాతంత్రాన్ని సాధించిన మహాత్మా గాంధీ సేవలు మరువరానివని ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు దిద్దిగా నాగేష్ అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్. ఆర్యవైశ్య సంఘం. యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసమార్గాన. దేశ స్వాతంత్రాన్ని సాధించి పెట్టిన గొప్ప మహాత్ముడు అన్నారు ఆయన సేవలు మరువరానివి మరువలేనివి అన్నారు. వాసవి క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్. ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు అంజయ్య. కార్యదర్శి సుధాకర్. ఆలయ కమిటీ అధ్యక్షుడు సాయిరాజ్. పురం సుధాకర్. పాండు లక్ష్మణ్. బిక్షపతి .రవి .జో గులు తదితర ఆర్యవైశ్యులు



## కుమార్ నింగపల్లి గ్రామం కొత్త కాలనీలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

### మంత్రి శ్రీహరి చొరవతో



**నర్వ జనవరి 30 ప్రజా జ్యోతి**
నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండలంలోని కుమార్ లింగంపల్లి గ్రామంలో గత 30 సంవత్సరాలుగా కొత్త గేరిలో విద్యుత్ స్తంభాలు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ప్రస్తుతం మంత్రి సురవతో సమస్య పరిష్కారం అయింది సమస్యను నర్వ మండల కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకువెళ్లగా మంత్రి వాకిటి శ్రీహరి గారితో మాట్లాడి విద్యుత్ స్తంభాలను ఇప్పించడం జరిగింది. గ్రామ సర్పంచ్ మెట్ల శివ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు స్తంభాలను ఏర్పాటు చేయించడం జరిగింది. కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారులి

## 23వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ప్రియాంకతులసి

**సదాశివపేట జనవరి 30 ప్రజాజ్యోతి:**
పురపాలక సంఘం ఎన్నికల లో భాగంగా శుక్రవారం 23వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ముంగిటి ప్రియాంక తులసి నామినేషన్ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా వాడు నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా డప్పు వాయిద్యాలు పెద్ద ఎత్తున బాణాసంచా కల్చుకుంటూ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు చిక్కల మల్లేశం. రామ్ శెట్టి. 23వ వార్డు మాజీ కౌన్సిలర్ ఇంద్రమోహన్ గౌడ్. తదితర పార్టీ శ్రేణులు కార్యకర్తలు..

## ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

### - ఫారం--12 ద్వారా దరఖాస్తు... తేదీలు, విధానంపై స్పష్టత ఇచ్చిన పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి వేణుగోపాల్





**మహబూబ్‌నగర్, జనవరి 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న అర్హులైన సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి వేణుగోపాల్ సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన అనంతరం ఫారం--12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పి.ఓ, ఏ.పి.ఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ఈ విషయాలను వివరించారు. జనవరి 30, 31 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించే సిబ్బంది శిక్షణ తరగతులలో ఫారం--12 అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.

ఎన్నికల విధుల్లో నియమితులైన ఉద్యోగులు ఫారం--12 నింపి, ఎన్నికల విధుల ఉత్తర్వులు, తమ ఎపిక్ కార్డు కాపీ జతపర్చి శిక్షణ తరగతులలోనే సమర్పించవచ్చని తెలిపారు. లేదా ఫిబ్రవరి 3వ తేదీ వరకు తమ మున్సిపల్ కార్యాలయం లేదా కలెక్టర్ కార్యాలయం లోని నోడల్ ఆఫీసర్ కార్యాలయంలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అలాగే ఎన్నికల సిబ్బందికి తమ ఓటు హక్కు కలిగిన మున్సిపల్ కార్యాలయంలో ఫిబ్రవరి 7న ఏర్పాటు చేసే ఫెసిలిటేషన్ సెంటర్‌లో కూడా ఓటు వేసే అవకాశం కల్పించినట్లు వేణుగోపాల్ తెలిపారు.పోస్టల్ బ్యాలెట్‌కు అర్హులైన వారిలో ప్రిసైడింగ్ ఆఫీసర్లు, పోలింగ్ ఆఫీసర్లు, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల డ్యూటీలో ఉన్న పోలీస్ సిబ్బంది (కానిస్టేబుల్స్, డ్రైవర్లు, ఇతర భద్రతా సిబ్బంది)తో పాటు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ వంటి రక్షణ దళాలలో పనిచేసే సర్వీస్ ఓటర్లు కూడా ఉన్నారని తెలిపారు.రిటర్నింగ్ అధికారి దరఖాస్తును పరిశీలించిన అనంతరం పోస్టల్ బ్యాలెట్ కిట్‌ను ప్రత్యక్షంగా అందజేస్తారని లేదా పోస్టు ద్వారా పంపిస్తారని చెప్పారు. ఈ కిట్‌లో కవర్--ఎ , కవర్--బి మరియు డిక్లరేషన్ ఫారం ఉంటాయని వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయేటప్పుడు బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థి పేరు ఎదుట టిక్ (?) మార్కు మాత్రమే వేయాలని, ఓటు వేసిన బ్యాలెట్‌ను కవర్--ఎలో పెట్టి సీల్ చేయాలని సూచించారు. అనంతరం డిక్లరేషన్ ఫారం--15పై సంతకం చేసి గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించుకుని, కవర్--ఎతో పాటు ఫారం--15ను కవర్--బిలో పెట్టి సీల్ చేయాలన్నారు. చివరిగా ఈ పెద్ద కవర్‌ను రిటర్నింగ్ ఆఫీసర్‌కు పోస్టు ద్వారా పంపవచ్చని లేదా ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్‌లో వేయవచ్చని నోడల్ అధికారి స్పష్టం చేశారు.

## ఫిబ్రవరి 12న జరిగే సార్వతీక సమ్మెను జయప్రదం చేయండి

### -టౌన్ సెక్రెటరీ బి రాములు




**అచ్చంపేట జనవరి 30 (ప్రజా జ్యోతి )**

12న జరిగే దేశవ్యాప్త సార్వతీక సమ్మెను జయప్రదం చేయాలని అనుమతి కోరుతూ అచ్చంపేట మున్సిపాలిటీ శానిటర్ ఇన్స్పెక్టర్ గణేష్ కి డిమాండ్లతో కూడిన వినత్పత్రాన్ని సిఐటియు ఆధ్వర్యంలో వారికి అందించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు టౌన్ కార్యదర్శి బి రాములు సిపిఎం మండల కార్యదర్శి వర్ధశీ సైదులు మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు రైతులకు ప్రజల కు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల పైన ప్రజల పైన పని భారం మోపే విధంగా కుట్ర చేస్తుందని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని మరియు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని వారు కోరారు.. ఉద్యోగ భద్రత కల్పించి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ శాఖలో వివిధ భాగాల్లో పని చేస్తున్న కార్మికులను దృష్టిలో పెట్టుకొని ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు కార్మికులు మరణిస్తే దహన సంస్కరణలకు 30 వేల రూపాయలు చెల్లించి కార్మికులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. కార్మికుడు చనిపోతే వారి కుటుంబంలో మరొకరికి అవకాశం కల్పించాలని కోరారు. మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులకి ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇంటి జాగాలు, కేటాయించి వారి సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు

పెరుగుతున్న పట్టణ విస్తరణ అనుకూలంగా కార్మికులతో పాటు అదనపు కార్మికులను కూడా నియమించాలని కోరారు పురపాలక లో పనిచేసే కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు మంజూరు చేయాలని మరియు ఆదివారము మరియు పండుగ దినము రోజున సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది నాగమ్మ బాలమ్మ వెంకటయ్య తిరుపతయ్య ప్రవీణ్ దామోదర్ శంకర్ నవీన్ బాలకృష్ణ రాజు మల్లమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

## భూత్పూర్ మున్సిపాలిటీలో నామినేషన్ స్వీకరణపై కలెక్టర్ క్షేత్రస్థాయి తనిఖీ

### - చివరి రోజు గందరగోళానికి తావు లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలి

**మహబూబ్‌నగర్, జనవరి 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

భూత్పూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పూర్తవుతోందా?, వార్డు స్థానాలకు ఇప్పటివరకు ఎన్ని నామినేషన్లు దాఖలయ్యాయి? వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి సందేహాలు తలెత్తినా వెంటనే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, అనవసర తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) సమయంలో ఎన్నికల నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు.

శుక్రవారం నామినేషన్లకు చివరి రోజైనందున అధిక సంఖ్యలో దరఖాస్తులు దాఖలయ్యే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఎలాంటి గందరగోళం ఏర్పడకుండా అప్రమత్తతతో విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. కాగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. అలాగే అన్ని పార్టీల అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, పార్టీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన వారు నిర్ణీత గడువులోపు బీ--ఫారం సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. గడువులోపు బీ--ఫారం సమర్పించని పక్షంలో వారిని స్వతంత్ర అభ్యర్థులుగా పరిగణిస్తామని తెలిపారు. ఈ తనిఖీలో స్థానిక ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.




## నిజాంపూర్ గ్రామంలో బెల్ట్ షాపులు తొలగించాలని గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మహిళల తీర్మానం




**సదాశివపేట జనవరి 30 ప్రజాజ్యోతి:**

రోజు రోజు కు యువకులు మద్యానికి బానిసలై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని నిజాంపూర్ గ్రామంలో మహిళలు. డ్వాక్రా గ్రూప్ సభ్యులు. గ్రామ సర్పంచ్ జుర్రిగల తులసి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు సమావేశం నిర్వహించి తీర్మానించారు అనంతరం సంబంధిత ఎక్సైజ్అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు.మహిళలు. డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్. నిజాంపూర్ గ్రామంలో మద్యం అమ్మే బెల్టు షాపులను తొలగించాలని మహిళలు గ్రామపంచాయతీ సర్పంచుకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

## జిల్లాలో సీసీఐ ద్వారా జోరుగా పత్తి కొనుగోళ్లు

### 5 జిన్నింగ్ మిల్లులలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో 11,413 మంది రైతుల నుంచి లక్షల క్వింటాళ్ల పత్తి సేకరణ

**మహబూబ్‌నగర్, జనవరి 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జిల్లాలో 2025--26 సీజన్‌కు సంబంధించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీ ఐ) ఆధ్వర్యంలో ప్రారంభించిన ఐదు జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 1,89,347.25 క్వింటాళ్ల పత్తిని 11,413 మంది రైతుల నుంచి సేకరించినట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. ఇంకా పత్తి విక్రయించని రైతులు ఉన్నట్లయితే, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో తమ పత్తి పంటను విక్రయించవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధరకు పత్తి విక్రయం జరిపించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## గూడులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

### మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి

**మల్దకల్ జనవరి30(ప్రజా జ్యోతి డివిజన్):**

గూడు లేని నిరుపేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని,అర్హులైన పేదలు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని తాటికుంట గ్రామంలో శుక్రవారం కుమ్మరి దేవమ్మ, కుమ్మరి లక్ష్మన్న నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ళను మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ బి.సరోజ,నరసింహులు,పంచాయతీ కార్యదర్శి శివన్న తో కలిసి ముగ్గుపోసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో 27 ఇంద్రమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు.లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.



## ఫిబ్రవరి 25 నుంచి మార్చి 13 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి**
**: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్‌నగర్, జనవరి 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 13వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీసీ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అలాగే ఫిబ్రవరి 2 నుంచి ఫిబ్రవరి 21 వరకు జిల్లాలోని 34 కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షలకు మొత్తం 21,884 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు అధికారులు వివరించారు. ఇందులో మొదటి సంవత్సరం జనరల్ 8,983 మంది, ఒకేషనల్ 1,876 మంది కలిపి 10,859 మంది, రెండవ సంవత్సరం జనరల్ 9,169 మంది, ఒకేషనల్ 1,856 మంది కలిపి 11,025 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో మొత్తం 35 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 17, తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలలో 1, తెలంగాణ మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలల్లో 2, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో 15 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పరీక్షల సమయంలో సెక్షన్ 144 అమలు చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 13 వరకు నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు.
అలాగే పరీక్ష కేంద్రాలలో తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, ఫ్యాన్‌లు ఏర్పాటు చేయాలని, నగర, పట్టణాలు, మండలాల్లో పారిశుధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో ఫస్ట్ ఎయిడ్ సదుపాయం, ఏఎన్ఎం లు, అవసరమైన మందులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సరిపడా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ప్రశ్నపత్రాలను భద్రంగా డిపాజిట్ చేయాలని పోస్టల్ అధికారులకు సూచించారు.
ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను కోరారు. పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్‌లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారిణి కౌసర్ జహాన్‌తో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్, ఆర్టీసీ, సమాచార, పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు

**-నీటి సమస్యల నివారణకు ఫిబ్రవరి 2 నుండి ప్రత్యేక డ్రైవ్**
**-గ్రామాల్లో నీటి సరఫరా వ్యవస్థపై నిశిత పరిశీలన**
**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ : జనవరి 30 ప్రజా జ్యోతి**
నాగర్‌కర్నూల్ జిల్లాలో రాబోయే వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయంలోనిప్రధాన సమావేశ భవనంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం,మిషన్ భగీరథ యస్సి జగన్ మోహన్, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలిసి జిల్లాత్రాగునీటి వేసవి ప్రణాళికపై మిషన్ భగీరథ,ఆర్. డబ్ల్యు.ఎస్ ఇంజినీర్లు,ఎంపీడీఓలు,ఎంపీ ఓలతో సమీక్ష నిర్వహించారు. ముందుగా క్షేత్ర స్థాయిలో తాగునీటి సరఫరా పరిస్థితి గురించి సంబంధిత అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవిలో జిల్లాలోని 754 హ్యాబిటేషన్లలోని2,09,326 కుటుంబాలకు ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాల్లో ఒక ఇంటికి 100 లీటర్ల తాగునీరు, పట్టణ ప్రాంతాల్లో రోజుకు 150 లీటర్ల తాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఉన్న 1,216 ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అత్యంత కీలకమైనదని,దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా తీరును ప్రతి రోజూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైన ఉందని,ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, అవసరమైనచోట చేతి పంపులు,బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటిసరఫరాను పునరుద్ధరించి అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని,నీటి ఎద్దడి కారణంగా ప్రజలకుఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని అన్నారు. అవసరం ఉన్న చోట ట్యాంకర్లను వినియోగించి ఇబ్బబందులు టాలెట్టకుండా చూడాలన్నారు.
మున్సిపల్ కార్యాలయాలకు,వాటర్ వర్క్స్,గ్రామ పంచాయతీ పరిధిలో,మున్సిపల్ పరిధిలో టోల్ ఫ్రీ,కాల్ సెంటర్ నెంబర్లు ప్రతి ఒక్కరికీ తెలిసేలా ఏర్పాటు చేయాలని,మండలాల పరిధిలోనినివాస ప్రాంతాలకు సరిపడా నీటి నిలువలనుఅందుబాటులో ఉన్నాయా లేదా అనే అంశంపైఅందరికీ అవగాహన కల్గి ఉండాలని,అవగాహన ఉంటే సమస్యల తలెత్తినప్పుడు పరిష్కారానికివీలవుతుందని అన్నారు. ప్రత్యేక అధికారులుతహసీల్దార్లు,ఎంపిడిఓలు క్షేత్ర స్థాయిలో నీటి సరఫరా తీరును నిత్యం పర్యవేక్షణ జరపాలనిస్పెషల్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ,ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనేసరిదిద్దాలని,తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని,మిషన్ భగీరథద్వారా నిర్ణీత పరిమాణంలో నీటిసరఫరా జరుగుతోందా లేదా అన్నది మండల అధికారులు గ్రామ పంచాయతీల కార్యదర్శులు సరి చూసుకోవాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రస్తుత వేసవిలో ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి సమస్య రాకుండా నిబద్ధతతో పనిచేయాలనిమారుమూల ప్రాంతాలనుసైతం సందర్శిస్తూ నీటి సరఫరా తీరుతెన్నుల గురించి వారి ద్వారా క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని,ప్రస్తుత వేసవి సీజన్ దృష్ట్యా మున్సిపల్‌కమిషనర్లు,మిషన్ భగీరథ,ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు,ఎంపిడిఓలు సమన్వయంతో, సమిష్టిగా పనిచేయాలని అన్నారు. ఫిబ్రవరి 2వ తేదీ లోపు జిల్లాలోని అన్ని గ్రామాల్లో మంచినీటి మరియు పారిశుద్ధ్య కమిటీలను ఏర్పాటు చేసి, నీటిసరఫరా వ్యవస్థను నిశితంగా పరిశీలించాలని జిల్లాలో ఫిబ్రవరి 2వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. ఈసమావేశంలో మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా విజయ్ శ్రీ,మిషన్ భగీరథ ఈఈ గ్రీడ్ సుధాకర్ సింగ్ పాల్గొన్నారు.



## కిష్టాపూర్ గ్రామంలో మధ్యాహ్న భోజన పథకం పరిశీలించిన సర్పంచ్ కొండయ్య





**ధన్వాడ జనవరి 30(ప్రజాజ్యోతి)**
కిష్టాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు గ్రామ సర్పంచ్ కొండయ్య మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా భోజనం నాణ్యత పరిశుభ్రత విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ఆయన పరిశీలించారుఅనంతరం విద్యార్థులతో కలిసి కూర్చొని భోజనం స్వీకరించి వారికి ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం ప్రాధాన్యతను వివరించారు విద్యార్థుల ఆరోగ్యం పోషణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారుఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఉత్సాహం పెరిగిందని గ్రామాభివృద్ధిలో విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తామని సర్పంచ్ కొండయ్య గారు తెలిపారు

## కేశంపేటలో సివిల్ రైట్స్--కుష్టు వ్యాధి నివారణ ప్రతిజ్ఞ



**రేవల్లి, జనవరి 30(ప్రజాజ్యోతి):**
కేశంపేట గ్రామంలో ఈరోజు సివిల్ రైట్స్ మరియు కుష్టు వ్యాధి నివారణపై ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాదేపల్లి రేవతి సురేష్ గౌడ్ , ఎమ్మార్వో , ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి ఎస్. అరవిందు కుమార్ , గ్రామ జీపీఓ, అసిస్టెంట్ విఆర్వో అచ్యుతా రెడ్డి, ఆర్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే గ్రామానికి చెందిన పలస వెంకటయ్య గౌడ్, బండారి మాసయ్య, మగ్రి కాశీం, బంకల నరసింహ, బంకల రామస్వామి, దేవని బాలస్వామి తదితరులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాల కార్మికుల భవిష్యత్తుకు అదనపు కలెక్టర్ భరోసా

**- ఆపరేషన్ స్మైల్ ముస్కాన్‌లో గుర్తించిన పిల్లల చదువుకు స్వంతంగా రూ.12,400 ఫీజు చెల్లింపు**

**మహబూబ్‌నగర్, జనవరి 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాల ద్వారా గుర్తించి రక్షించిన బాల కార్మికులు చదువుతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ అన్నారు. ఈ క్రమంలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్మీడియట్ చదువుకునేందుకు ఆయనే స్వయంగా ముందుకు వచ్చి పరీక్ష ఫీజును చెల్లించడం విశేషంగా నిలిచింది. బాల కార్మికుల విద్యాభ్యాసానికి అడ్డంకులు ఉండకూడదన్న ఉద్దేశంతో మొత్తం రూ.12,400ను తన సొంత నిధుల నుంచి చెల్లించినట్లు తెలిపారు. చదువుతోనే జీవన మార్గం మారుతుందని, భవిష్యత్తు బాగుపడుతుందని పిల్లలకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి జరీనా బేగం, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివయ్య, డిసిపిఓ నర్మదతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. బాల కార్మికుల పునరావాసం, విద్యపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.

